# SKR GOVT DEGREE COLLGE

Gudur,SPSR Nellore

COVID SERVICES UNDER SALIS 2020

**CONDUCTED AWARENESS PROGRAMMES ON COVID FOOD PACKETS, MASKS AND RATION DELIVERED TO POOR AND NEEDY IN VIEW OF COVID ON 11 AND 12 APRIL 2020 IN SLUM AREAS OF NELLORE TOWN UNDER SALIS – NELLORE CHAPTER BY E. KIRAN KUMAR AND P.VIJAY MAHESH KUMAR**







SALIS


SALIS
Society for the Advancement of Library and Information Science
NELLORE CHAPTER
To Reach the Unreached




SALIS


SALIS








# పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ

**నెల్లూరు,కల్చరల్ ,ఏప్రిల్ 9 (ప్రభ న్యూస్)**:నెల్లూరులోని ఫ్రెండ్స్ వాకర్స్ ఆధ్వర్యంలో గురువారం 5మంది సభ్యుల సహకారంతో పొదలకూరురోడ్, పద్మావతి సెంటర్‌లోని దాదాపు 150 మంది నిరుపేదలు, కర్షకులు, వాహనదారులకు ..సంస్థగౌరవ అధ్యక్షులు నలబోలు బలరామయ్యనాయుడు మంచినీరు, ఆహార పొట్లాలుఅం దజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్ జోన్ ప్రకటించిన వార్డులలో ప్రభుత్వాధికారులు చెప్పిన సూచనలు పాటిస్తూ కరోనాను తరిమికొడదామని పిలు పునిచ్చారు. ఈసందర్భంగా క్లబ్ సభ్యులను అభినందించారు. ఈకార్యక్రమంలో బొగ్గవరపు శ్రీమన్నారాయణ,లక్ష్మీనారాయణ, కొండూరు సుబ్బారావు, షేక్ నజీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




ఆహార పొట్లాలు అందజేస్తున్న కెప్టెన్ యుగంధర్‌రెడ్డి



ఆహార పొట్లాలు అందజేస్తున్న నలుబోలు బలరామయ్యనాయుడు

### ఉమ్మారెడ్డిగుంటలో..

నెల్లూరు10ఆంధ్రా నౌకాదళ యూనిట్ ఆధ్వర్యంలో గురువారం నగరంలోని ఉమ్మారెడ్డిగుంట, రైలుకట్ట ప్రాంతంలో గల మురికివాడల్లో నివసిస్తున్న శ్రీకాకుళం వచ్చిన వలస కూలీలకు ఎన్‌సీసీ కమాండింగ్ ఆఫీసర్ కెప్టెన్ జీఎస్ యుగంధర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆహార పొట్లాలు పంపిణీ చేశారు.ఈ6కమంలోనే ప్రజలకు కరోనా వ్యాధి నింఆరణపై తీసుకోల్సిన జాగ్రత్తలపై అవగామన కల్పించారు. అనంతరం శాని టైజర్స్‌తో చేతులు శుభ్రపరచి మాస్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో అసోసియేట్ ఎన్‌సీసీ అధికారులు డాక్టర్ ఎన్ ప్రభాకర్, గుండాల నరేంద్రబాబు, సివి నాగరాజు, విజయ మహేష్, నవీన్, శ్రీకాంత్, నిత్తై, రజనీష్, రమణ, దేముడునాయుడు, వారభద్రాకరెడ్డి, చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ




ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

**నెల్లూరు(కల్చరల్) , ఏప్రిల్10 (ప్రభ న్యూస్):** సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్‌మేషన్ సైన్స్(సాలిస్) నెల్లూర్లు చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ ఆద్వర్యంలో శుక్రవారం నగరంలోనిపాత చెక్ పోస్ట్ ప్రాంతంలోని షకూర్ నగర్ , రైలుకట్ట ప్రాంతంలోని మురికివాడల్లో నివవిస్తున్న పేదవారికి దాత కెవి రవుణయ్య సహకారంతో డాక్టర్ సివి సురేష్ సారథ్యంలో ఆమార పొ ట్లాల ను అందజేశారు. ఈసందర్భంగా డాక్టర్ ఎన్ ప్రభాకర్ మాట్లాడుతూ తమ వంతు గా సామాజిక సేవాకార్యక్రమాల్లో భాగంగా ఈకార్యక్రమాలను నిర్వహిస్తున్నా మన్నారు.అనంతరం కరోనా వైరస్ సోకకుండా ఉండాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు పాటించాలన్న విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సాలిస్ కార్యదర్శి డాక్టర్ సిహెచ్ వీరాంజనేయులు, ఈ కిరణ్‌కుమార్ , టి విజయ మహేష్, టి శ్రీనివాసులురెడ్డి, షేక్ చాంద్ బాషా,సిపిఎం నగర కార్యదర్శి మూలం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sat, 11 April 2020
https://epaper.prabhanews.com/c/50839814

శనివారము 11-4- 2020

## ఆకలితో అలమటిస్తున్న వారిని ఆదుకోవాలి:: చాప్టర్ చైర్మన్ డాక్టర్ యన్. ప్రభాకర్

నెల్లూరు, విద్య, ఏప్రిల్, 10 (అంతిమ తీర్పు-హమీద్ హుసేన్) : సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్ వారి ఆధ్వర్యంలో, నగరము లోని, స్థానిక పాతచెక్ ఫోస్టు ప్రాంతములోని షకుర్ నగర్ లో,రైలు కట్ట ప్రాంతంలో గల మురికి వాడలో నివసిస్తున్న కూలి పనులు చేసుకుని జీవించే పేదవారికి, భోజనం దాత కె.వి. రమణయ్య సహకారంతో, డాక్టర్ సి.వి సురేష్ సారధ్యంలో, ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ తీవ్రంగా ప్రబలి, ప్రపంచ దేశాల్ని అతలాకుతలం చేస్తున్న నేపథ్యంలో,




కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి ఈ వ్యాధి భారీ నుంచి ప్రజలను కాపాడేందుకు,ఈ వ్యాధి తీవ్రతను అరికట్టేం దుకు లాక్ డౌన్ అమలు చేస్తున్న తరుణంలో పేదప్రజలు ఆకలితో అలమటించకుండా ప్రభుత్వంతో పాటు,సామాజిక సేవాసంస్థలు కూడా ముందుకు వచ్చి కూలి పనులు లేక ఆకలితో అలమటిస్తున్న అనాథల, అభాగ్యులను ఇతోధికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలోనే సాలిస్ నెల్లూరు చాప్టర్ చైర్మన్ డాక్టర్ యన్. ప్రభాకర్ మాట్లాడుతూ తమవంతుగా సామాజిక సేవా కార్యమాల్లోభాగంగా, ప్రజలకు కోవిడ్ 19 కరోనా వ్యాధి రాకుండా వుండాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి,మనిషికి మనిషికి కనీసం మూడు అడుగులు దూరం పాటించాలని,రోజుకు వీలైనన్ని సార్లు చేతులను సబ్బుతో మోచేతులు వరకు కడుక్కో వాలని, దగ్గినా,తుమ్మినా గుడ్డ అడ్డం పెట్టుకోవాలని, గోరువెచ్చని నీటిని తాగాలని,ఆహారపదార్థాలను చల్లగా కాకుండా వేడిగా ఉన్నప్పుడే తినాలని , సాధ్యమైనంత వరకు ఇల్లు విడిచి బయటకు వెళ్ల కుండా జాగ్రత్తపడాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం సి.పి.ఎం. నగర కార్యదర్శి మూలంరమష్, శానిటైజర్ తో ప్రతి ఒక్కరికీ చేతులు శుభ్రపరచి, మాస్కులు, భోజన పొట్లాలను, మంచి నీటి ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సాలిస్ సెక్రటరీ డాక్టర్ సి. హెచ్. వీరాంజనేయులు, ఇ.కిరణ్ కమార్, పి.విజయ్ మహేష్, టి.శ్రీనివాసులురెడ్డి, కె.వెంకటేష్, మాజీ కార్పోరేటర్ చాంద్ భాషా ,తదితరులు పాల్గొన్నారు.(32)

# కరోనా వ్యాధి రాకుండా అవగాహన




నెల్లూరు, ఏప్రిల్ 10, 2020 (పున్నమి విలేఖరి) : సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్ వారి అధ్వర్యంలో పాతవెక్ భోస్టు ప్రాంతములోని షకుర్ నగర్ లో,రైలు కట్ట ప్రాంతంలో గల మురికి వాడలో నివసిస్తున్న కూలి పనులు చేసుకుని జీవించే పేదవారికి, భోజనం దాత KV రమణయ్య సహకారంతో డాక్టర్ సి.వి సురేష్ సారధ్యంలో ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ తీవ్రంగా ప్రబలిలి ప్రపంచ దేశాల్ని అతలాకుతలం చేస్తున్న నేపథ్యం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని నరేంద్రమోడీ, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి ఈ వ్యాధి భారీ నుంచి ప్రజలను కాపాడేందుకు,ఈ వ్యాధి తీవ్రతను అరికట్టేందుకు లాక్ డౌన్ అమలు చేస్తున్న తరుణంలో పేదప్రజలు ఆకలితో అలమటించ కుండా ప్రభుత్వంతో పాటు సామాజిక సేవాసంస్థలు కూడా ముందుకు వచ్చి కూలి పనులు లేక ఆకలితో అలమటిస్తున్న అనాథలు, అభా గ్యులను ఇతోధికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలోనే SALIS Nellore Chapter Chairman డాక్టర్ యస్. ప్రభాకర్ మాట్లాడుతూ తమవంతుగా సామాజిక సేవా కార్యమాల్లోభాగంగా ప్రజలకు కోవిడ్ 19 కరోనా వ్యాధి రాకుండా వుండాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి, మనిషికి మనిషికి కనీసం మూడు అడుగులు దూరం పాటించాలని, రోజుకు వీలైనన్ని సార్లు చేతులను సబ్బుతోవెూచేతులు వరకు కడుక్కోవాలని ,దగ్గినా,తుమ్మినా గుడ్డ అడ్డం పెట్టుకోవాలని, గోరు వెచ్చని నీటిని తాగాలని, ఆహారపదార్థాలను చల్లగా కాకుండా వేడిగా ఉన్నప్పుడే తినాలని , సాధ్యమైనంత వరకు ఇల్లు విడిచి బయటకు వెళ్ల కుండా జాగ్రత్తపడాలని తదితర విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం CPM నగర కార్యదర్శి మూలం.రమష్, శానిటైజర్ తో ప్రతి ఒక్కరికీ చేతులు శుభ్రపరచి , మాస్కులు, భోజన పొట్లాలను, మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో SALIS సెక్రటరీ డాక్టర్ వీరాంజనేయులు, ఇ.కిరణ్ కమార్ ,వి.విజయ్ మహేష్, టి.శ్రీనివాసులురెడ్డి, కె.వెంకటేష్, మాజీ కార్పోరేటర్ చాంద్ భాషా ,తదితరులు పాల్గొన్నారు.

## మాంసం చేప

చేజర్ల ,ఏప్రిల్ 10 ,20 20 . (పు
వేయాలి చేజర్ల మండలం చేజర్ల
దుకాణాలు మూసి వేయాలి చేజర్ల ప
చేపలు మాంసం క్రయ విక్రయాలు
అలాగే శిక్షలు కూడా ఉంటాయని ప్ర
తెలిపారు.

Printed By: Sarvepalli Koteswara Rao, 27/1/919, Putta Street, Balaji Nagar, N
Published at 27/1/919, Putta Street, Balaji Nagar, Nellore - 524 002.
Editor : Sarvepalli Koteswara R

**ప్రజాశక్తి- నెల్లూరు సిటీ ప్రతినిధి**

సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ ఆధ్వర్యంలో కూలి పనులు చేసుకుని జీవించే పేదవారికి భోజన పొట్లాలను అందజేశారు. పాతచెక్ ఫోస్టు ప్రాంతంలోని షుకూర్‌నగర్, రైలు కట్ట ప్రాంతంలోని మురికి వాడలో నిర్వహించిన ఈ కార్యక్రమం కె.వి రమణయ్య సహకారంతో డాక్టర్ సి.వి సురేష్ సారధ్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎస్. ప్రభాకర్ మాట్లాడారు. సిపిఎం నగర కార్యదర్శి మూలం రమేష్ శానిటైజర్‌తో ప్రతి ఒక్కరికీ చేతులు శుభ్రపరచి, మాస్కులు, భోజన పొట్లాలను, మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. కార్యక్రమంలో ఎస్ఎఎల్ఐఎస్ సెక్రటరీ డాక్టర్ సిహెచ్. వీరాంజనేయులు, ఇ.కిరణ్‌కమార్, పి.విజ య్ మహేష్, టి.శ్రీనివాసులురెడ్డి, కె.వెంక టేష్, మాజీ కార్పొరేటర్ ఎస్‌కె. చాంద్ బాషా పాల్గొన్నారు.

Sat, 11 April 2020
epaper.prajasakti

# లాక్‌డౌన్‌లో పేదలకు చేయూత

విశాలాంధ్ర బ్యూరో-నెల్లూరు : సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్ వారి ఆధ్వర్యంలో పాతచెక్ ఫోస్టు ప్రాంతములోని షుకుర్ నగర్‌లో, రైలుకట్ట ప్రాంతంలోని మురికివాడలో నివసిస్తూ కూలి పనులు చేసుకుని జీవించే పేదవారికి, కేవీ రమణయ్య సహకారంతో డాక్టర్ సివి సురేష్ సారధ్యంలో శుక్రవారం భోజనం ప్యాకెట్లు పంపిణీ చేశారు. సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ ఛైర్మను డాక్టర్ ఎస్.ప్రభాకర్ మాట్లాడుతూ తమవంతుగా సామాజిక సేవా కార్యమాల్లో భాగంగా ప్రజలకు కొవిడ్-19 వ్యాధి రాకుండా ఉండాలంటే ఏం జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలనే తదితర విషయాలపై అవగాహన కల్పించారు. అనంతరం సీపీఎం నగర కార్యదర్శి మూలం రమష్, శానిటైజర్‌తో ప్రతి ఒక్కరికీ చేతులు శుభ్రపరచి, మాస్కులు, భోజన పొట్లాలను, మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ డాక్టర్ వీరాంజనేయులు, ఇ.కిరణ్ కమార్ ,పి.విజయ్ మహేష్, టి.శ్రీనివాసులురెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ఆహారపొట్లాలు అందచేస్తున్న దృశ్యం

# అభాగ్యులను ఇతోధికంగా ఆదుకోవాలి



నెల్లూరు, ఏప్రిల్ 11, 2020 (పున్నమి విలేఖరి): సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్, మరియు సర్వోదయకళాశాల వారి ఆధ్వర్యంలో AC నగర్ ప్రాంతములోని రామ్ నగర్‌లో నివసిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, కూలి పనులు చేసుకుని జీవించే పేదవారికి, భోజనం దాత రాధాకృష్ణయ్య సహకారంతో , సర్వోదయకళాశాల కరస్పాండెంట్ రాధాకృష్ణయ్య సారథ్యంలో ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా కరోనా వైరస్ తీవ్రంగా ప్రబలలి ప్రపంచ దేశాల్ని అతలాకుతలం చేస్తున్న నేపథ్యం లో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి వైఎస్. జగన్మోహనరెడ్డి ఈ వ్యాధి భారీ నుంచి ప్రజలను కాపాడేందుకు,ఈ వ్యాధి తీవ్రతను అరికట్టేందుకు లాక్ డౌన్ అమలు చేస్తున్న తరుణంలో పేదప్రజలు ఆకలితో అలమటించకుండా ప్రభుత్వంతో పాటు సామాజిక సేవాసంస్థలు కూడా ముందుకు వచ్చి కూలి పనులు లేక ఆకలితో అలమటిస్తున్న అనాథల,అభాగ్యులను ఇతోధికంగా ఆదుకోవాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే CPM నగర కార్యదర్శి మూలం.రమేష్ మాట్లాడుతూ తమవంతుగా సామాజిక సేవా కార్యమాల్లోభాగంగా ప్రజలకు కోవిడ్ 19 కరోనా వ్యాధి రాకుండా వుండాలంటే ఎలాంటి ముందు జాగ్రత్తలు తీసుకోవాలి, ఎలాంటి ఆహారాన్ని తీసుకోవాలి,మనిషికి మనిషికి కనీసం మూడు అడుగులు దూరం పాటించాలని,రోజుకు వీలైనన్ని సార్లు చేతులను సబ్బుతోమోచేతులు వరకు కడుక్కోవాలని ,దగ్గినా,తుమ్మినా గుడ్డ అడ్డం పెట్టుకోవాలని, గోరువెచ్చని నీటిని తాగాలని,ఆహారపదార్థాలను చల్లగా కాకుండా వేడిగా ఉన్నప్పుడే తినాలని , సాధ్యమైనంత వరకు ఇల్లు విడిచి బయటకు వెళ్ల కుండా జాగ్రత్తపడాలని ,బయటకు వెళ్ళేవాళ్ళు తప్పనిసరిగా మాస్కులు ధరించాలని ,తదితర విషయాలపై అవగాహన కల్పించారు.అనంతరం SALIS Nellore Chapter Chairman డాక్టర్ ప్రభాకర్, శానిటై జర్ తో ప్రతి ఒక్కరికీ చేతులు శుభ్రపరచి , మాస్కులు, భోజన పొట్లాలను,సోపులను, మంచినీటి ప్యాకెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్వోదయకళాశాల ప్రిన్సిపాల్ పిచ్చయ్య, డాక్టరు సి.వి. సురేష్, SALIS సెక్రటరీ డాక్టర్ Ch వీరాంజనేయులు, ఇ.కిరణ్ కుమార్ ,పి.విజయ్ మహేష్, టి.శ్రీనివాసులురెడ్డి, కె.వెంకటేష్,నాగరాజు, CPM నాయకులు, పి.శ్రీ రాములు మాజీ కార్పోరేటర్ కత్తి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఏసీనగర్, రామ్‌నగర్‌లో..

సొసైటీ ఫర్ అడ్వాన్స్‌మెంట్ అండ్ లైబ్రరీ ఇన్‌ఫర్‌మేషన్ సైన్స్ (సాలిస్) నెల్లూరు చాప్టర్, సరోంవదయ కళాశాల వారి ఆద్వర్యంలో శనివారం నగరంలోని ఏసీ నగర్, రామ్‌నగర్ ప్రాంతాల్లో నివశిస్తున్న పారిశుద్య కార్మికులకు, నిరుపేద కూలీలకు దాత రాధాకృష్ణయ్య సహకారంతో సర్వోదయా కళాశాల కరస్పాండెంట్ ఏ రాధాకృష్ణయ్య సారథ్యంలో ఆహార పొట్లాలను పంపిణీ చేశారు. ఈసందర్భంగా సాలిస్ నెల్లూరు చాప్టర్ చైర్మన్ డాక్టర్ ఎన్ ప్రభాకర్ శానిటైజర్‌తో ప్రతి ఒక్కరికీ చేతులు శుభ్ర పరచి సోపుల, మంచినీటి ప్యాకెట్లు, మాస్కులు అందజేశారు. ఈకార్యక్రమంలో సర్వోదయా కళాశాల ప్రిన్సిపాల్ పిచ్చయ్య, డాక్టర్ సివి సురేష్, సాలిస్ కార్యదర్శి డాక్టర్ సిహెచ్ వీరా ంజ నే యులు, ఇ కిరణ్‌కుమార్, విజయ్‌మహేష్, సిపిఎం నాయకులు మూలం రమేష్ శ్రీరాములు ,మాజీ కార్పొరేటర్ కత్తి శ్రీనివాసు లు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రభ Sun, 12 April 2020
https://epaper.prabhanews.com/

# ఆహార ప్యాకెట్లు పంపిణీ

పాల్గొన్నారు.

**ఎస్ఎఎల్ఐఎస్ ఆధ్వర్యంలో...**

స్థానిక రాంనగర్ ప్రాంతంలో నివసిస్తున్న నిరుపేదలకు, పారిశుధ్య కార్మికులకు ఆహార ప్యాకెట్లు పంపిణీ చేశారు. శనివారం జరిగిన ఈ కార్యక్రమం సొసైటీ ఫర్ అడ్వాన్స్ మెంట్ అండ్ లైబ్రరీ ఇన్ఫర్మేషన్ సైన్స్ నెల్లూరు చాప్టర్, సర్వోదయ కళాశాల వారి సహకారంతో నిర్వహించారు. సర్వోదయ కళాశాల కరస్పాం డెంట్ రాధాకృష్ణయ్య మాట్లాడుతూ కరోనా వైరస్ తీవ్రంగా ప్రబలి సమాజాన్ని అత లాకుతలం చేస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం లాక్‌డౌన్ ప్రకటించిందన్నారు. సర్వోద యకళాశాల ప్రిన్సిపల్ పిచ్చయ్య డాక్టరు సి.వి. సురేష్, ఎస్ఎఎల్ఐఎస్ కార్యదర్శి డాక్టర్ సిహెచ్ వీరాంజనేయులు, ఇ.కిరణ్ కమార్ ,పి.విజయ్ మహేష్, టి.శ్రీని వాసులు రెడ్డి, కె. వెంకటేష్, నాగరాజు, సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు పులిగండ్ల శ్రీరాములు, మూలం రమేష్, మాజీ కార్పొరేటర్ కత్తి.శ్రీనివాసులు పాల్గొన్నారు.




పేదలకు ఆహార పొట్లాలు పంపిణీ చేస్తున్న ఎస్ఎఎల్ఐఎస్ నాయకులు

జరిగిన కార్యక్రమంలో దాతల సహాయంతో 300 మందికి భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రూరల్ కమిటీ కార్యదర్శి కండే కోటేశ్వరరావు, సిపిఎం నాయకులు నాగయ్య దయాకర్, సుధాకర్, శ్రీనయ్య, వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.



Sun, 12 April 2020
epaper.prajasakti.com/c/50864522